క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామానికి చెందిన పిన్నక వెంకట్రావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రూ.10 లక్షల ఎల్‌ఓసీని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య గురువారం అందజేశారు. కార్యక్రమంలో చైతన్య వెంట మాజీ సర్పంచ్ రావిశ్రీధర్, గుండపనేని ఆనంద్, సాధినేని మస్తాన్‌రావు, నాయకులు ఉన్నారు.

ఉపాధి హామీ ఏపీవోగా లక్ష్మీదేవి

చినగంజాం: ఉపాధి హామీ ఏపీఓగా జే లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన కే సంతోషం విధుల్లో అవకతవకలకు పాల్పడటంతో సస్పెన్షన్‌కు గురికాగా గత రెండు నెలలుగా ఆ స్థానం ఖాళీగా ఉంది. ఆమె స్థానంలో జే పంగులూరులో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవిని మండలానికి నియమించారు. ఆమెతో పాటు జే పంగులూరు నుంచి బదిలీపై వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్ పీ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్



చెస్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన చెస్ పోటీల్లో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విజేతలకు వరుసగా రూ 3,116, రూ 2116, రూ 1116లు నగదు బహుమతులు నిర్వాహకులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ఏ ఉదయ్‌కుమార్, జీ రామకోటేశ్వరరావులు వ్యవహరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు టీ సాంబశివరావు, ఎం కోటేశ్వరరావు ఇతర ప్రతినిధులు కే రవిబాబు, ఖాజా హుస్సేన్, ఇంటూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

9598 మందికి పీఎం కిసాన్

బల్లికురవ: ప్రభుత్వం పీఎం కిసాన్, వైఎస్సార్ రైతు భరోసా కింద రైతులకు ఈనెల 27న పెట్టుబడిసాయం లబ్ధిదారుల ఖాతాకు జమవుతుందని వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 ఆర్‌బీకెల పరిధిలో 9598 మంది రైతులు అర్హులు కాగా ఇంకా 882 మంది రైతులు కే-వైసీ చేయించుకోలేదన్నారు. ఈ-కేవైసీ చేయించుకోకపోతే పెట్టుబడి సాయం వర్తించదని, వీఏఏల వద్దకు వెళ్లి చేయించుకోవాలన్నారు.

కార్మికులకు సత్కారం



ప్లాంట్ సిబ్బందితో రోటరీ క్లబ్ ప్రతినిధులు

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుద్ధ జల కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని గురువారం ఘనంగా సత్కరించారు. మండలంలోని పర్చూరు, నూతలపాడు, ఆదిపూడి ప్లాంట్లలో సేవలు అందిస్తున్న సిబ్బందికి నగదు పురస్కారం, నూతన వస్త్రాలు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానంద రెడ్డి, సపోర్ట్ అధ్యక్షుడు పోలిశెట్టి చంద్రం, కొల్లా నరేంద్ర కుమార్, పాబోలు ఉదయభాస్కర్, కోటా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఐరన్ మాత్రలతో ఆరోగ్యం



మాత్రలు మింగిస్తున్న వైద్యశాఖ అధికారులు

బల్లికురవ: పాఠశాలలోని విద్యార్థులంతా ఆరోగ్యంగా, హుషారుగా ఉండేందుకు ఐరన్, ఫోలిక్ మాత్రలు మింగాలని గుంటుపల్లి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జీ. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పెదఅంబడిపూడి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐరన్ మాత్రలపై అవగాహన కల్పించి మింగించారు. ఈ మాత్రల వల్ల హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ మేరి శ్రుతి, ఆషా వర్కర్లు శివలీల, భారతి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో గ్రామ స్వరాజ్యం



ధర్మవరంలో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



దేవినూతలలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి వెంకటేష్, అధికారులు

- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- సర్టిఫికెట్లు పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

మేదరమెట్ల/అద్దంకి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గ్రామ స్వరాజ్యం సాధ్యమయిందని శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని తమ్మవరం, పమిడిపాడు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. సాంకేతిక సమస్యలతో సంక్షేమ పథకాలు అందని అర్హులు సరైన ధ్రువపత్రాలు పొందాలన్నారు. సురక్ష కార్యక్రమాన్ని ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా తమ్మవరంలో 1027, పమిడిపాడులో 874 ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ సుశీల, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

– అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం, ధర్మవరం గ్రామాల సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితం అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎంపీపీ అవిశెన జ్యోతి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో దేవసేనకుమారి, ఎంపీటీసీ సభ్యులు, జేసీఎస్ మండల మండల ఇన్‌చార్జి, సచివాలయ కన్వీనర్లు, మండల, గ్రామ నాయకులు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాంధ్రగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం..

చీరాల టౌన్: రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం చీరాల మండలంలోని దేవినూతల, విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నీ సామాజిక వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి నిరంతరం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజా దెబోరా, తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సాంబశివరావు, పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కారంచేడు: రాష్ట్ర ప్రజలకు పారదర్శక పాలనతో పాటు వారికి అవసరమైన మరింత మెరుగైన సేవలందించేందుకే మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన కారంచేడులోని డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రతి ఇంట్లోని రైతు, మహిళ, విద్యార్థులు, యువతీ, యువకులకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు కూడా వెంటనే ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. 1755 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నామని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో డీ విజయలక్ష్మి, డీటీ పీ సుశీలాదేవి, ఎంఈఓ సత్యన్నారాయణ, ఏపీఎం మధుసూదనరావు, ఏపీఓ ప్రదీప్, అంజయ్య, విమోచన సచివాలయ సిబ్బంది వలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండలంలోని జరుబులవారిపాలెంలో తహసీల్దారు ఎస్ వెంకటరత్నం అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించి 1472 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు, సర్పంచ్ మాదాసు కుమారి, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, వలంటీర్లు, గృహసారథులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



పమిడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పత్రాలను అందజేస్తున్న చైతన్య



కారంచేడులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

ప్రొటోకాల్‌లో ప్రాధాన్యత ఇవ్వరా ?

- అధికారుల పనితీరు మారాలి
- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల అసంతృప్తి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీలక్ష్మి

ఇంకొల్లు (చినగంజాం): ప్రజా ప్రతినిధులుగా ప్రజలు తమను మెజార్టీ ఓట్లు వేసి గెలిపిస్తే అధికారులు మాత్రం ప్రొటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇంకొల్లు జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మితో పాటు ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అధికారులు మండలంలో నిర్వహిస్తున్న వైద్యం, విద్య, ఉపాధి హామీ, వైఎస్సార్ కేపీ, అంగన్‌వాడీ, మండల సమావేశాలు, రెవెన్యూ కార్యక్రమాల్లో తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రొటోకాల్ సైతం పాటించకుండా వారిష్టమొచ్చిన రీతిలో విధులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వారు ప్రజా ప్రతినిధులను సంప్రదిస్తారని, మాపై అధికారులు పనితీరు ఈ విధంగా ఉంటే వారికి తాము ఏమీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మండల స్థాయిలో జెడ్పీటీసీకి గాని, ఎంపీటీసీలకు గాని, పంచాయతీ, సచివాలయ స్థాయిలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులకుగాని అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ ద్వారా మండలంలో లక్ష మొక్కలు నాటాలని లక్ష్యం నిర్ణయించారని దానిని పూర్తి చేయాలని ఏపీవో రేణుక సమావేశంలో కోరగా గంగవరం ఎంపీటీసీ మేకల రాజగోపాలరావు మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ ద్వారా వేసిన మొక్కలు ఆనవాళ్ల కనపడటం లేదని మరలా ఇప్పుడు లక్ష మొక్కలు వేసినంత మాత్రాన ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌ఎం రాజ్యలక్ష్మి, డీటీ స్వర్ణ గీతారాణి, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఏఓ వేణుగోపాల్, ఏపీఎం మోహనరావు, సీడీపీఓ ఝాన్సీ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

- దివ్యాంగుడి కృత్రిమ పాదాల కోసం రూ. 20 వేలు పంపిణీ



దివ్యాంగుడికి ఆర్థిక సాయం అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్

చీరాల రూరల్ : సమాజ సేవలో ఎస్‌ఆర్‌అండ్‌పీఎం చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రోటరీ క్లబ్ ముందంజలో ఉన్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో తోటవారిపాలెం వీవర్స్ కాలనీకి చెందిన పొట్టేటి సాయి అనే దివ్యాంగుడికి జైపూర్ కృత్రిమ పాదాలు అమర్చుకునేందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 15,000, రోటరీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ విస్తర్ల బాబురావు రూ. 5 వేలను వెంకటేష్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దాతలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇన్నర్‌వీల్ క్లబ్ మహిళా ప్రతినిధులు కరణం వెంకటేష్‌ను ఘనంగా సత్కరించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, రోటరీ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, చారుగుళ్ల ప్రసాద్, దోగుపర్తి వెంకట సురేష్, కట్టా రవిచంద్ర, చింతా రమేష్, గుర్రం బదరి, శీరాం రమేష్, వంగర పూర్ణ, విశ్రాంత డిటీ దేగల తిరుపతిరావు, కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు విస్తర్ల సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

చారిత్రాత్మకం వేటపాలెం గ్రంథాలయం

- ఎమ్మెల్సీ పోతుల సునీత



కుర్చీలు అందిస్తున్న ఎమ్మెల్సీ సునీత



గాంధీజీ చేతి కర్రను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సునీత

వేటపాలెం: రాష్ట్రంలోనే పేరుగాంచిన చారిత్రాక సారస్వత నికేతనం వేటపాలెం గ్రంథాలయమని ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయాన్ని ఎమ్మెల్సీ సునీత, పోతుల సురేష్ సందర్శించారు. లైబ్రరీలో పురాతన పుస్తకాలు, తాళపత్ర గ్రంథాలను పరిశీలించారు. గ్రంథాలయంలో ఉన్న మహాత్మా గాంధీజీ చేతి కర్రను పరిశీలించారు. గ్రంథాలయానికి ప్రభుత్వం అందజేసిన వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును పరిశీలించారు. గ్రంథాలయ చరిత్రను లైబ్రేరియన్ శ్రీవల్లిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయానికి 12 కుర్చీలను బహూకరించారు. కార్యక్రమంలో అవ్వారు మోహన్, తేళ్ల అంజయ్య, డేవిడ్ మనోహర్, ప్రకాశ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు పంపిణీ చేస్తున్న వెంకటేష్



పూసపాడులో సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు

చీరాల అర్బన్: పట్టణంలోని విఠల్‌నగర్‌లో వేములపాటి దాశరథి ఆధ్వర్యంలో గురువారం ఆరె రాఘవరెడ్డి స్మారకోతన్నత పాఠశాలలోని ఐదుగురికి విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. విద్యార్థినులకు అండగా నిలిచి వారికి ఉపయోగకరంగా ఉండేలా సైకిళ్ల పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆరె గిరిధరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు, నాగేశ్వరరావు, బోయిన రాఘవ, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, కంపా అరుణ్, ఎస్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. గురువారం పూసపాడు ఎస్‌కేపీవీఎస్ హైస్కూల్ పాఠశాలలోని ఎనిమిది మంది బాలికలకు ఒక్కొక్కటి రూ.7 వేల విలువ చేసే సైకిళ్లను బహూకరించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, పూసపాడుకు చెందిన యార్లగడ్డ రామకృష్ణ, బోడావుల రఘురాం సోదరుడు బీ రామకృష్ణ జ్ఞాపకార్థం అందజేశారు. దాతల దాతృత్వాన్ని పాఠశాల హెచ్‌ఎం కే శ్రీనివాసరావు కొనియాడి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల రికార్డు అసిస్టెంట్ ప్రభాకరరావు, ఉపాధ్యాయ సిబ్బంది సత్యనారాయణ, సుబ్బాయమ్మ, నాగేశ్వరరావు, సాగర్, సాయి, సుబ్బారావు, వేణు, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పారదర్శకత అవసరం



సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్ పద్మావతి

జే.పంగులూరు/అద్దంకి రూరల్: ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకంగా ఉండాలని బీఎల్‌ఓలకు తహసీల్దార్ సూచించారు. మండలంలోని పంగులూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ ఐ పద్మావతి ఆధ్వర్యంలో బీఎల్‌ఓల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీఎల్‌ఓలు వారి పరిధిలోని ఓటర్ల లిస్టును క్షుణంగా పరిశీలించి, ప్రతి ఇంటికి వెళ్లాలని తెలిపారు. ఆ లిస్టులో చనిపోయిన వారిని, పెళ్లి చేసుకొని వెళ్లిపోయిన వారిని గుర్తించి పేర్లను తొలగించాలన్నారు. తొలగింపులో ఎలాంటి ఆరోపణలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొత్తవారిని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. మండల పరిధిలోని 21 గ్రామలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించే వారి లిస్టును ప్రతి వారం తెలపాలన్నారు. ఆర్‌ఐ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పకడ్బందీగా చేయాలి..

ఓటర్ల జాబితాను పకడ్బందీగా చేయాలని అద్దంకి తహసీల్దార్ జీవి సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. జాబితాలో అవకతవకలకు అవకాశం రానివ్వకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులు గ్రామాల వారీగా ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతాలు

వేటపాలెం: స్థానిక ఒన్‌వే రోడ్డులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మండల పూజా 41 రోజులో భాగంగా దంపతులతో వ్రతాలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి హనుమాచార్యులు పాల్గొన్నారు.

యాసిడ్ అమ్మకాల్లో నిబంధనలు తప్పనిసరి

చీరాల: యాసిడ్ అమ్మకాలు చేసే వ్యాపారులు క్రమం తప్పకుండా రిజిస్టర్లలో స్టాకు వివరాలు నమోదు చేయాలని డీఎస్పీ ఎస్.ప్రసాదరావు అన్నారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో యాసిడ్ అమ్మకాలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. యాసిడ్ అమ్మకాలు చేసేవారు నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాలలో, బంగారు ఆభరణాలు తయారు చేసేవారు ఎక్కువగా యాసిడ్‌ను వాడుతున్నారని, వీరు తప్ప అవసరం లేనివారు ఎవరైనా వచ్చి యాసిడ్ కొనుగోలు చేసినా వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

వలంటీర్లకు వందనం

నిత్య సేవకులు.. ప్రగతి సారథులు

- సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వలంటీర్లు
- అందరి మన్ననలతో ఆత్మవిశ్వాసం

చీరాల టౌన్/వేటపాలెం: మహోన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థ సత్ఫలితాలను ఇస్తోంది. సామాజిక పింఛన్లు కాని, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు, ఏ ప్రభుత్వ పథకమైనా నేరుగా లబ్ధిదారులకు అందిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు వలంటీర్లు. 50 ఇళ్లకు నియమించిన వలంటీర్ల ద్వారా ప్రజలు అన్నీ రకాల సేవలను పొందుతున్నారు. ఆపత్కాల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వలంటీర్లపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నా ప్రజా సేవే తమకు ముఖ్యమంటున్నారు.

ఒక్క రోజులోనే రైస్ కార్డు..



రైస్‌కార్డు అందిస్తున్న వలంటీర్ (ఫైల్)

ఈఫొటోలో కనిపిస్తున్న వృద్ధురాలి పేరు పి.నాగేశ్వరమ్మ. ఈపురుపాలెం పంచాయతీలో నివాసం ఉంటోంది. భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో కొన్ని కారణాలతో రైస్ కార్డులో నాగేశ్వరమ్మ పేరు కూడా డిలీట్ అయ్యింది. దీంతో ప్రతినెలా సరుకులు అందక ఇబ్బందులు పడింది. విషయం తెలుసుకున్న వలంటీర్ ఒక్క రోజులోనే రైస్ కార్డును అందేలా చేశాడు. ఆపత్కాల సమయంలో వృద్ధురాలికి ముఖ్యమైన రైస్ కార్డు అందించడంతో ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ.



బెడ్ మీద ఉన్న కుమారికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ (ఫైల్)

ఈమె మహిళ పేరు కుమారి. ఈపురుపాలెం గ్రామం. ప్రతి నెలా ఫించన్ తీసుకునే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రిలో చికిత్స పొందింది. శస్త్ర చికిత్స చేసుకున్న ఆ మహిళ పింఛన్ తీసుకోకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని గ్రహించిన వలంటీర్ ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రికి వెళ్లి మరీ పింఛన్ అందించాడు. తన విధిని సమర్థవంతంగా నిర్వహించాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు వలంటర్ సొంత ఖర్చుతో వెళ్లి పింఛన్ అందించడంలో ప్రభుత్వానికి, వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపింది.

1వ తేదీ ఉదయాన్నే పింఛన్ ఇస్తున్నారు..



కే సుబ్బరావమ్మ, వేటపాలెం

గత ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సాయంకాలం వరకు వేచి ఉంటేనే పింఛన్ ఇచ్చేవాళ్లు. ఇపుడు ఆ పరిస్థితి లేదు. 1వ తేదీ ఉదయం ఏడు గంటలకే ఇంటికి వచ్చి వలంటీర్ పింఛన్ ఇచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా పని కావాలంటే వెంటనే చేసి పెడుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ రూ. 2,750 ఇంటి అవసరానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

చేనేత పింఛను మంజూరు..



మాది పందిళ్లపల్లి గ్రామం. నేను చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. మా వలంటీర్ శ్రీనివాసరావుతో నాకు చేనేత పింఛను మంజూరు చేయించాలని కోరాను. దానికి సంబంధించిన అన్ని పత్రాలు తీసుకెళ్లాడు. అతనే ప్రభుత్వ కార్యాలయం వద్దకి వెళ్లి పింఛను మంజూరు చేయించాడు. గతంలో అయితే పింఛన్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. – **లేళ్ల హేమసుందరరావు, పందిళ్లపల్లి**

రెండు గ్రామాల్లో నేడు జగనన్న సురక్ష

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి, వెలమవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరవుతారని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా సచివాలయల వద్ద క్యాంపులు నిర్వహిస్తామని వివరించారు. మండల స్థాయి అధికారులు లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.